విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

మంగళవారం 11 నవంబరు, 2025 — 4 పేజీలు

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు : ప్రకాశం జిల్లా పీసీ పల్లి మండలం, లింగన్నపాలెంలో మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంఎస్ఎంఈ పార్కులను ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో పార్క్ దగ్గర ఏర్పాట్లను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం పరిశీలించారు. కనిగిరి ఎమ్మెల్యే డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి , ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య తో కలిసి సభా వేదిక, గ్యాలరీలు, పార్కింగ్ ఏరియా తదితర ఏర్పాట్లు పర్యవేక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడంతోపాటు యువతకు ముఖ్యంగా స్థానిక నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా

2

చట్ట ప్రకారం విచారణ జరిపి న్యాయం చేస్తాం:ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 134 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో వేదాయపాలెంకి చెందిన వ్యక్తిని నెల్లూరుకు చెందిన గోళ్ళ బెనర్జీఏహర్షవర్ధన్ అనే వ్యక్తి పది లక్షల రూపాయలు నగదు తీసుకొని బ్యాంకు ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి, అసభ్యకరంగా ఫోటోలు ఇంస్టాగ్రామ్‌లో పెడుతూ వేధిస్తున్నాడని, వేణు అతనికి సహకరించిన వారిపై విచారించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. నెల్లూరు రూరల్కి చెందిన దివ్యాంగురాలని మనుబోలుకు చెందిన తాళ్లూరు రమణయ్య అనే వ్యక్తి తన బలహీనతను ఆసరాగా చేసుకుని నమ్మించి, తన ఇంటికి తీసుకెళ్లి, పలు విధాలుగా వేధించినట్లు తన నుండి రక్షణ కల్పించాలని కోరారు. కొండాపురంకి చెందిన మహిళను కొంతమందిని, కొండాపురంకు చెందిన తప్పెట మాలకొండయ్య అనే వ్యక్తి పలు రకాల సబ్సిడీ లోన్లు ఇప్పిస్తానని నమ్మించి ఒక్కొక్కరు వద్ద 35000 నగదు తీసుకొని లోను ఇప్పించకుండా నగదు తిరిగి ఇవ్వకుండా మోసం చేశాడని, విచారించి న్యాయం చేయాలని కోరారు.బుచ్చికి చెందిన మహిళను తన భర్త అత్తమామలు అదనపు కట్నం కోసం వేధిస్తూ ఇంటింటి గెంటివేశారని విచారించిన న్యాయం చేయాలని అదే విధంగా నెల్లూరు రూరల్ పరిధికి చెందిన మహిళ పొదలకూరులో పెళ్లి చేసుకున్నట్లు, వివాహమైనప్పటి నుండి భర్త, అత్తింటివారు వేధిస్తున్నట్లు, తన బంగారం కూడా తీసుకొని బ్యాంకులో కుదరపెట్టినట్లు, ఇంటి నుండి వెళ్లిపోవాలని వేధిస్తున్నారని కౌన్సిలింగ్ నిర్వహించి కుటుంబాన్ని చక్కదిద్దాలని కోరారు. .ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా జిల్లా ఎసీనప్ప డా. అజిత వేజెండ్ల హామీ ఇచ్చారుఈ.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) .సౌజన్య ఆత్మకూరు డీఎస్పీ వేణుగోపాల్ ,ఎస్ బి డీఎస్పీ శ్రీ శ్రీనివాసరావు లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి , పీసీఆర్ సీఐ భక్తవత్సల రెడ్డి, ఎస్ బి-2 సీఐ శ్రీనివాసరెడ్డి కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు

అర్జీదారుల సమస్యలకు పరిష్కారం చూపాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : పలు సమస్యల పరిష్కారం కోసంజిల్లా కేంద్రానికి వచ్చే అర్జీదారుల సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని తిక్కనప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లతో పాటు జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు,డిఆర్వో విజయకుమార్,జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి, డ్వామా పీడీ గంగా భవాని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు,ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారుల ౹ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాఅధికారులు పాల్గొన్నారు. ట్రాన్స్‌జెండర్లకు ధ్రువీకరణ పత్రాలు, గుర్తింపుకార్డులు పంపిణీ:జిల్లా దివ్యాంగులు, వృద్ధులు,హిజ్రాల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సుమారు 30మంది ట్రాన్స్‌జెండర్లకు కలెక్టర్ హిమాన్షు శుక్ల ధ్రువీకరణ పత్రాలను, గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. 2019 హిజ్రాల చట్టం ప్రకారం హిజ్రాలకు సమాజంలో గౌరవం కల్పించాలనే లక్ష్యంతో అధికారిక గుర్తింపు పత్రాలు, ఐడెంటిటి కార్డులను నేషనల్ పోర్టల్ ఫర్ ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ పోర్టల్ ద్వారా మంజూరు చేస్తున్నట్లు ఆ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మహ్మద్ అయూబ్ చెప్పారు.ఈ సర్టిఫికెట్ల ద్వారా వికలాంగుల తరహాలో హిజ్రాలకు కూడా 6వేలు పింఛన్‌ను రాష్ట్రప్రభుత్వం మంజూరు చేస్తుందని చెప్పారు.అలాగే నకిలీ హిజ్రాలను గుర్తించ వచ్చన్నారు. దేశంలో ఎక్కడైనా ఈగుర్తింపు కార్డు ఉపయోగపడుతుందన్నారు. దివ్యాంగుల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకున్న కలెక్టర్:జిల్లా కలెక్టరు కార్యాలయానికి సమస్యలు చెప్పుకునేందుకు విచ్చేసిన పలువురు దివ్యాంగుల వద్దకే కలెక్టర్ వెళ్లిసమస్యలు తెలుసుకున్నారు.వికలాంగుల సంక్షేమ సంఘంపేరుతో జిల్లాకు సంబంధంలేని ఒకవ్యక్తి విభిన్నప్రతిభా వంతుల శాఖ అధికారులను పలురకాలుగా వేధిస్తున్నారని, వికలాంగులను చిన్నచూపు చూస్తున్నారని దివ్యాంగులు కలెక్టరుకు విన్నవించారు. స్పందించిన కలెక్టరు తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

లడ్డూ కల్తీ కుట్రదారుల పాపం పండుతోంది: సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : కోట్లాది మంది భక్తుల సెంటిమెంటును దెబ్బతీసిన పాపాత్ములు ఫలితం అనుభవించక తప్పదు అని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. నెల్లూరులో సోమవారం సోమిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడి ప్రసాదం పవిత్రతను భ్రష్టుపట్టించిన వారి పాపాలు పండుతున్నాయి. వాస్తవాలను జీర్ణించుకోలేక దొంగ సాక్షిలో అడ్డగోలుగా వార్తలు వండి వారుస్తున్నారు వైసీపీ హయాంలో లీటర్ కు20 కమీషన్ తీసుకుని కల్తీ నెయ్యిని సరఫరా చేయించిన విషయం వాస్తవం కాదా ఒక్క లీటర్ పాలు కొనుగోలు చేయని బోలేబాబా డెయిరీ నుంచి నెయ్యి కొనుగోలు చేయడం అవినీతిలో భాగమే..జగన్ రెడ్డికిహిందూ దేవుళ్లంటే నమ్మకంలేదు. వైవీసుబ్బారెడ్డిదీ అదే పరిస్థితి అని వింటుంటాం. ఈ క్రమంలోనే తిరుమల లడ్డూ తయారీలో వాడే నెయ్యిలో కల్తీ జరిగిపోయింది సీబీఐ విచారణతో నిర్ఘాంతపోయే వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి వాస్తవాలను జీర్ణించుకోలేక దొంగ సాక్షిలో రివర్స్ రాతలకు పనిపెట్టారు. బ్యాంకు ఖాతాలు, లావాదేవీల వివరాలను సిట్ కోరితే వైవీ సుబ్బారెడ్డి కోర్టుకు ఎందుకెళ్లారు. కుట్రలు చేయకపోతే అంత భయమెందుకో తిరుమల లడ్డూ అంటే కోట్లాది మంది భక్తుల సెంటిమెంట్ ఆ సెంటిమెంట్ ను దెబ్బతీసిన వారు ఫలితం అనుభవించక తప్పని పరిస్థితి వస్తుంది ఏఆర్ డెయిరీకి అర్హత లేకపోయినా నెయ్యి సరఫరా ఆర్డర్లుఇవ్వడం కుంభకోణంలో భాగమే వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి, రోజా, చెవిరెడ్డి తదితరు లందరూ ధర్మారెడ్డి సహకారంతో వేల దర్శన టికెట్లు అడ్డగోలుగా పొంది సంతలా మార్చేశారు.ప్రస్తుతం బీఆర్ నాయుడు ఆధ్వర్యంలో అంతా నిజాయితీతో జరుగుతోంది. కోటాకు మించి ఒక్క లెటర్ ను అనుమతించే పరిస్థితి లేదు వెంకటేశ్వర స్వామికి అంకితమై బీఆర్ నాయుడు సేవలు అందిస్తున్నారు.

ప్రతి రైతుకు

యూరియా అందించాలి:సిపిఐ

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు : వరి నాటిన ప్రతి రైతుకు యూరియా అందించాలని సిపిఐ, రైతు సంఘం నాయకులుడిమాండ్ చేశారు. రైతు సమస్యల పైన సోమవారంకలెక్టర్ ని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు దామా అంకయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంగపట్నం రమణయ్యలు మాట్లాడుతూ జిల్లాలోని కౌలు రైతులు ప్రభుత్వం రైతులకు ఎకరాకు మూడు బస్తాలు యూరియా అందించాల్సి ఉంది.అదేవిధంగా వరి నాటిన ప్రతి రైతుకు భేషరతుగా యూరియాని సబ్సిడీ కింద రైతులకు అందించాలి రాజకీయాలకు అతీతంగా రైతుల కష్టాలను ప్రభుత్వం వెంటనే తీర్చాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులుషానవాజ్, సిపిఐజిల్లా సహాయ కార్యదర్శి యామల మధు, సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, ఇన్సాబ్ జిల్లా అధ్యక్షులు అజీజ్ అహ్మద్, ముక్తియార్, సుబ్బరాయుడు, రైతులు వెంకటసుబ్బయ్య, నరసయ్య, జానీ, తదితరులు పాల్గొన్నారు

ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి

డయల్ యువర్ కార్యక్రమానికి విశేష స్పందన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని ఆ సంస్థ చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. ఏపీ ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా తిరుపతి,చిత్తూరు, నెల్లూరు, కడప,అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి 76 మంది వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకువచ్చారు. నెల్లూరు నుండి 7 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరు, గృహాలపై వెళ్ళే విద్యుత్ లైన్లు, పాఠశాల ప్రాంగణంలో వున్న విద్యుత్ లైన్ల మార్పు,కాలిపోయిన/చోరీకి గురైన ట్రాన్స్ ఫార్మర్లను మార్చడంలోజాప్యం,విద్యుత్ బిల్లులు,విద్యుత్ లైన్లు/స్తంభాల మార్పిడి, విద్యుత్ లైన్లకు దగ్గరగా చెట్ల కొమ్మలు వుండడం,ఇనుప విద్యుత్ స్తంభాలమార్పు,వ్యవసాయానికి విద్యుత్

2లో

సాఫ్ట్‌వేర్ రంగంలో సంచలనం

నెల్లూరు కేంద్రంగా 'బ్లేజ్‌అప్' ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు : టెర్రాలాజిక్ వారి వరల్డ్‌క్లాస్ సక్సెస్‌సాఫ్‌వేర్ అనేది మెట్రోపాలిటన్ నగరాలకే కాదు, చిన్నస్థాయి నగరాలకు సైతం విస్తరించాలనే సంకల్పంతో ఆవిర్భవించిన సాఫ్ట్‌వేర్ సంస్థ టెర్రాలాజిక్. నెల్లూరుకు చెందిన రెనిల్‌కుమార్‌రెడ్డి వినూత్న సాంకేతిక ఆలోచనల నుండి పుట్టిన టెర్రాలాజిక్ సాఫ్ట్‌వేర్ కంపెనీ అమెరికా, ఇండియాలో విస్తృత సేవలందిస్తోంది. బెంగళూరు, హైదరాబాద్ వంటి మెట్రో నగరాల్లోనే కాదు, నెల్లూరు వంటి ద్వితీయ స్థాయి నగరాలకు సైతం సాఫ్ట్‌వేర్ రంగాన్ని తీసుకురావాలనే సంకల్పంతో రెనిల్‌కుమార్‌రెడ్డి కొన్నేళ్ళ క్రితమే ఈ నగరంలో తన సొంత సంస్థ 'టెర్రాలాజిక్'ను స్థాపించి కొన్ని వందల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించారు. అంతటి సేవా దృక్పథం కలిగిన రెనిల్‌కుమార్‌రెడ్డి తన మాతృభూమి నెల్లూరు నగరం వేదికపై నుండి సాఫ్ట్‌వేర్ రంగంలో మరో సంచలనం సృష్టించబోతున్నారు. అన్ని ఎంటర్‌ప్రైజ్ ఆపరేషన్స్‌కు ఉపయోగపడే ఆర్టిఫిషియల్ ఇంటలిజన్స్ ఫ్లాట్‌ఫాం 'బ్లేజ్‌అప్'ను ఈ నెల 9వ తేదీన నెల్లూరులో నుండే ఆవిష్కరించి ప్రపంచానికి అందించారు. ద్వితీయస్థాయి నగరం నుండి ఒక అంతర్జాతీయ స్థాయి 'యాప్'ను ఆవిష్కరిస్తుండడం ఇదే ప్రథమం. సాఫ్ట్‌వేర్‌లో వరల్డ్‌క్లాస్ ప్రోడక్ట్ తయారు చేయడానికి అమెరికాలోని సిలికాన్ వ్యాలీ, ఇండియాలోని మెట్రోసిటీలలో ఉండాల్సిన అవసరం లేదని, సరైన టీమ్, సరైన విజన్, సరైన పర్పస్ ఉంటే ఎక్కడనుండైనా ప్రోడక్ట్ లాంచ్ చేయవచ్చని చాటిచెప్పడమే రెనిల్‌కుమార్‌రెడ్డి ముఖ్య ఉద్దేశ్యం. ఆయన ఆలోచనల అద్భుత రూపమే ఈ 'బ్లేజ్‌అప్'. ఈ ఆవిష్కరణ ద్వితీయ శ్రేణి నగరాలలో సాఫ్ట్‌వేర్ రంగానికి పెద్ద మలుపని, కొత్తగా ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని, స్థానికంగా యువతలో ఇన్నోవేషన్స్‌ను ప్రోత్సహిస్తుందని, రాబోయే కాలంలో యువత సాంకేతిక నైపుణ్యాన్ని పెంచుకోవడానికి దోహదపడుతుందని రెనిల్‌కుమార్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.రేనిల్ కుమర్ రెడ్డి కార్య దక్షతను ప్రోత్సహించే క్రమంలో అమెరికా లోని ప్రముఖ వ్యాపార దిగ్గజం బ్రిజన్ హెూల్డర్ సంస్థలో పెట్టుబడులు పెట్టడం విశేషం.

బ్లేజ్‌అప్ అంటే ఏమిటి?

బ్లేజ్‌అప్ అనేది ఒక యూనిఫైడ్, ఇంటెలిజెంట్, ఏజెంటిక్ సొల్యూషన్. ఇది బిజినెస్‌లు ఎలా ఆపరేట్ అవుతాయో పూర్తిగా మార్చేస్తుంది. ఇంకా ప్రొడక్టివిటీని బూస్ట్ చేస్తుంది. ఎంటర్‌ప్రైజ్‌లను ఏ.ఐ%-%డ్రైవన్ ఏజెంట్స్‌తో ఎంపవర్ చేయాలనే విజన్‌తో బిల్డ్ చేయబడిన బ్లేజ్‌అప్, హెచ్‌ఆర్, ఫైనాన్స్, ఐటి, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, సిఆర్‌ఎం వంటి ఆపరేషన్లను ఒకే ఇంటెలిజెంట్ ప్లాట్‌ఫార్మ్‌లో సింప్లిఫై చేస్తుంది.'బ్లేజ్‌అప్' గురించి చెప్పే ముందు, ఒక చిన్న ప్రశ్న? ఎప్పుడైనా సాఫ్ట్‌వేర్‌ని మేనేజ్ చేయడం, పీపుల్‌ని మేనేజ్ చేయడానికంటే ఎక్కువ స్ట్రెస్‌ఫుల్‌గా అనిపించిందా? ఇది కొంచెం ఫన్నీగా అనిపించొచ్చు. కానీ బ్లేజ్‌అప్ మార్కెట్ రీసెర్చ్ సమయంలో మేము చాలాసార్లు విన్న కామెంట్ ఇది.ఇప్పటి మార్కెట్ ఎఫిషియన్సీ, గ్రోత్ అని ప్రామిస్ చేసే టూల్స్ చాలా ఉన్నాయి. కానీ రియాలిటీ ఏమిటంటే %-% చాలా బిజినెస్‌లు ఇంకా ఫ్రాగ్మెంటెడ్ సిస్టమ్స్‌తో స్ట్రగుల్ అవుతున్నాయి. టూల్స్ మధ్య ప్రాపర్ ఇంటిగ్రేషన్ లేదు. కస్టమైజేషన్ లిమిటెడ్, సాఫ్ట్‌వేర్ ఖర్చులు పెరుగుతున్నాయి. ఈ సమస్యని సాల్వ్ చేయడానికి, మేము మూడు సంవత్సరాలు ఒక డెడికేటెడ్ టీమ్‌తో కలిసి బిజినెస్‌లు ఎలా వర్క్ అవుతున్నాయో డిఫరెంట్ డొమెయిన్స్‌లో స్టడీ చేశాం. అదంతా మొదలైంది టెర్రాలాజిక్ యొక్క కొత్త బ్రాంచ్ నెల్లూరులో స్టార్ట్ చేసినప్పుడు. ఆ చిన్న స్పార్క్ ఇప్పుడు ఒక పెద్ద విజన్‌గా మారి బిజినెస్ కాంప్లెక్సిటీస్‌ని సింప్లిఫై చేయడానికి 'బ్లేజ్‌అప్' రూపంలో వెలుగుతోంది. ఈ మొత్తం జర్నీ రిజల్ట్‌నే 'బ్లేజ్‌అప్'. ఇది కేవలం సింప్లిఫై చేయడం కాదు, మీ బిజినెస్ అవసరాలకు తగిన విధంగా సమస్యలను సాల్వ్ చేసే ఇంటెలిజెంట్ ఏఐ ఏజెంట్ సొల్యూషన్.

కోర్‌క్యాపబిలిటి (బై ఏజెంట్):

హెచ్‌ఆర్ ఏజెంట్ : ఆన్‌బోర్డింగ్, ఆఫ్ బోర్డింగ్, టైమ్‌షీట్స్, ప్రోగ్రెస్ ట్రాకింగ్ ఇవన్నీ ఆటోమేట్ చేసి, హెచ్‌ఆర్ వర్క్ 40% తగ్గిస్తుంది మరియు రిక్రూట్‌మెంట్ ఖర్చులు 30% తగ్గిస్తాయి.

ఫైనాన్స్‌ఏజెంట్ : గ్లోబల్ పేరోల్, ఎక్స్పెన్స్ ట్రాకింగ్, అప్రూవల్స్, కంప్లయెన్స్ %-% ఇవన్నీ హ్యాండిల్ చేసి, 80% రొటీన్ ఫైనాన్స్ టాస్క్‌లు ఆటోమేట్ చేస్తుంది. ఎక్స్పెన్స్ ఫ్రాడ్ 50% తగ్గుతుంది.

ఐటిఎస్‌ఎం ఏజెంట్ : అసెట్స్, లైసెన్సులు, టికెట్లు వీటిని ఎఫెక్టివ్‌గా మేనేజ్ చేస్తూ, ఆటోమేటెడ్ రిజల్యూషన్ సజెషన్స్ ఇస్తుంది. అసెట్ మిస్‌మేనేజ్‌మెంట్ 90% తగ్గుతుంది. టికెట్ రిజల్యూషన్ 70% వేగంగా అవుతుంది.

ప్రోజెక్ట్ మేనేజ్‌మెంట్ ఏజెంట్ : ప్రాజెక్ట్ ప్లానింగ్, రిసోర్స్ ఆప్టిమైజేషన్‌ని సమర్థంగా మేనేజ్ చేస్తుంది. 98% ప్రాజెక్ట్‌లను టైమ్‌లో డెలివర్ చేస్తుంది. స్టేటస్ మీటింగ్స్ 45% తక్కువ అవుతాయి.

సిఆర్‌ఎం ఏజెంట్: లీడ్స్, కాంట్రాక్ట్, మార్కెటింగ్ క్యాంపెయిన్స్, ఏఐ ఫాలోఅప్స్ %-% వీటిని సమగ్రంగా మేనేజ్ చేస్తుంది. ఫాలోఅప్ 50% వేగంగా జరుగుతుంది. ఎంగేజ్‌మెంట్ 20% పెరుగుతుంది.

బిజినెస్ ఇంపాక్ట్ : 100% వరకు ప్రొడక్టివిటీ ఇంప్రూవ్‌మెంట్. 40% వరకు రిపిటేటివ్ టాస్క్‌ల తగ్గింపు. రియల్‌టైమ్ ఇన్‌సైట్స్‌తో 2 ఫాస్టర్ డెసిషన్ సైకిల్స్.స్మార్ట్ డెసిషన్ల కోసం రియల్‌టైమ్ ఇన్‌సైట్స్ అందిస్తుంది.స్టార్టప్‌ల నుండి పెద్ద ఎంటర్‌ప్రైజ్‌ల వరకు ఈజీగా స్కేల్ అవుతుంది. డేటా సెక్యూరిటీ, ఫ్యూచర్ %-% రెడీనెస్‌ను నిర్ధారిస్తుంది.

'బ్లేజ్‌అప్' గురించి : 'బ్లేజ్‌అప్' అనేది హెచ్‌ఆర్, ఫైనాన్స్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ వంటి వ్యాపార కార్యకలాపాలను సులభతరం చేయడానికి రూపొందించిన ఇంటెలిజెంట్ ఏఐ ప్లాట్‌ఫారమ్. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌ను వేగవంతం చేయడానికి ఈ ప్లాట్‌ఫారమ్‌ని రూపొందించాం. బ్లేజ్‌అప్ ఏజెంట్స్ కంపెనీలకు వేగంగా స్కేల్ అవ్వడానికి, సమర్థవంతంగా పనిచేయడానికి మరియు ఏఐ ఫస్ట్ ప్రపంచంలో ముందుండడానికి సహాయపడతాయి.

మిషన్: ఇఫిషియన్సీని తగ్గిస్తూ, ప్రొడక్టివిటీని పెంచి, ఇన్నోవేషన్ కోసం స్థానం సృష్టించే ఇంటెలిజెంట్ ఏజెంట్స్‌తో వ్యాపారాలను శక్తివంతం చేయడం.

టీమ్‌ వ్యాఖ్య : 'బ్లేజ్‌అప్' నెల్లూరులో మాత్రమే కాక, ప్రపంచానికి రూపొందించబడిరది. ఇన్నోవేషన్ ఎక్కడినుండి అయినా రావచ్చని మేము నమ్ముతాము. బ్లేజ్‌అప్‌తో, రీజనల్ స్థాయిలోట పరిష్కారాలు గ్లోబల్ ఇంపాక్ట్ ఇవ్వగలవని చూపిస్తున్నాం. రెనిల్ కోమిట్ల, కో - ఫౌండర్, బ్లేజ్‌అప్ ఏఐ.

రెనిల్ కోమిట్ల, సిఇఓ కో ఫౌండర్ వ్యాఖ్య:

'బ్లేజ్‌అప్' సాధారణ ఐఏ టూల్ కాదు. ఇది మీ వ్యాపారం కోసం ఇంటెలిజెంట్ పార్ట్‌నర్. ఏఐ మీ తోడుగా ఉంటే, మీరు వ్యాపారం పెరుగుదలపై ఫోకస్ చేయగలరు, మిగతా పనులు 'బ్లేజ్‌అప్' నిర్వహిస్తుంది.

మాతృ, శిశు మరణాలు నివారించాలి

విశాలాంధ్ర - దగదర్తి : మాతృ, శిశు మరణాలు నివారించాలని, తల్లి, బిడ్డ ఆరోగ్యంగా వుండాలని వెంగళరావు నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు యం.మహేష్ తెలిపారు.. సోమవారం డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ, వెంగళరావు నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ల ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ పథకము క్రింద గర్భవతులకు, బాలింతలకు వైద్య శిబిరం జరిగింది. ఆరోగ్య కేంద్రం వైద్యులు యం.మహేష్ గర్భవతులకు, బాలింతలకు మొదటగా వైద్య పరీక్షలు నిర్వహించిన తరువాత మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకోవాలని, రక్త హీనత లేకుండా చూసుకోవాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, గర్భవతులు డాక్టర్ల సలహాలు పాటించాలని, తల్లి, బిడ్డ ఆరోగ్య సంరక్షిణే ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ పథకం ఉద్దేశ్యం అన్నారు. తదుపరి డాక్టర్ రామ్ సెంటర్ వారు ఐరన్ పొలిక్ సిరప్ లు, కాల్సియం, విటమిన్స్ డ్రాప్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పి. హెచ్.సి.వైద్యులు యం.మహేష్, డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డి, కమ్యునిటి ఆర్గనైజర్ ప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ రమణయ్య, ఎ.యన్.యం లు, ఆషావర్కర్లు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఇంటూరి

(మొదటి పేజి తరువాయి)50 ఎం ఎస్ ఎం ఈ పార్కులను ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్ గా కనిగిరి నుంచి ప్రారంభిస్తారని తెలిపారు. తమలో ఉన్న ఆలోచనలకు యువత పదునుపెట్టి ఆచరణలో పెడితే ఎన్నో ఆవిష్కరణలకు ఆస్కారం కలుగుతుందన్నారు. నిరంతర కృషితో తాము ఉన్నతస్థానానికి ఎదగడమే కాకుండా, పదిమందికీ అవకాశాలు కల్పించే స్థాయికి ఎదగాలని సూచించారు. కొత్తగా ప్రారంభించబోయే ఎం ఎస్ ఎం ఈ పార్కుల ద్వారా రాబోయే రోజుల్లో లక్షల మంది జీవితాల్లో వెలుగులు నిండుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు అల్లం వెంకటేశ్వర్లు, ముప్పవరపు వేణు, మేడా మల్లికార్జున, గుమ్మ శివ పాల్గొన్నారు..

డయల్ యువర్ కార్యక్రమానికి విశేష స్పందన

(మొదటి పేజి తరువాయి) వేళలు, విద్యుత్ స్తంభాలపై డిష్ వైర్లు వేలాడుతుండడం, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తదితర సమస్యలు వీటిలో వున్నాయి. ఈ సమస్యలపై సిఎండి శివశంకర్ లోతేటి సమాధానమిస్తూవినియోగదారులసమస్యలనుత్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సంస్థ పరిధిలోని 9 జిల్లాల్లో ప్రత్యేకాధికారులు ఆయా సమస్యలను పరిష్కారం అయ్యేంత వరకు స్వయంగా పర్యవేక్షిస్తారని తెలిపారు. తద్వారా సమస్యలను సత్వరం పరిష్కరించవచ్చని వివరించారు. దీర్ఘకాలిక విద్యుత్ సమస్యలను ఈ కార్యక్రమం ద్వారా తమ దృష్టికి తీసుకువచ్చినట్లయితే వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గత సోమవారం నిర్వహించిన డయల్ యువర్ సీఎండి కార్యక్రమం ద్వారా నమోదైన 87 సమస్యల్లో 62 సమస్యలను ఇప్పటికే పరిష్కరించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్లు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయడం లేదా వాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం ద్వారా కూడా విద్యుత్ సమస్యలనుఅధికారుల దృష్టికి తీసుకువచ్చి, పరిష్కరించుకోవచ్చనిసూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ %ద% ఐటి) పి. అయూబ్ ఖాన్, డైరెక్టర్ (టెక్నికల్ హెచ్‌ఆర్ డి) కె. గురవయ్య, డైరెక్టర్/ ఫైనాన్స్ (ఎఫ్‌ఎసి) కె. రామమోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణా దేవి, కె. ఆదిశేషయ్య, పి. సురేంద్ర నాయుడు, యం. మురళీ కుమార్, జనరల్ మేనేజర్లు సి. హెచ్. రామచంద్రరావు, జి. చక్రపాణి, డి. సురేంద్ర రావు, సి. ప్రసాద్, వై. వెంకటరాజు, పి. భాస్కర్ రెడ్డి, డి. జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్‌కు సెయిల్ ఎనర్జి ఇండియా లిమిటెడ్

రక్త భాగాల విభజన మిషన్ బహుకరణ

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ, బ్లడ్ సెంటర్కు సెయిల్ ఎనర్జి ఇండియా లిమిటెడ్ వారు అత్యంత అధునాతనమైన రిఫ్రిగేరాటెడ్ సెంట్రిఫుజ్ మెషిన్ (రక్త భాగాల విభజన) ను రాష్ట్రం లోనే మొదటగా ఛైర్మన్ వాకాటి విజయ కుమార్ రెడ్డి సమక్షంలో రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ కు విరాళంగా అందచేసారు. ఈ సందర్భంగా సెయిల్ కంపెనీ ఛైర్మన్ తారెక్ మహమ్మద్, నదియా ఆల్ బటాషి, డైరెక్టర్ సైరస్ ఎరచ్ కూపర్, షేర్ణ కూపర్, సీఈఓ జె.మహాపాత్ర ,శ్రీపుష్పమహాపాత్ర లు రెడ్ క్రాస్ లోచేస్తున్నంటు వంటిసేవలను, ప్రాజెక్టు లను చూసి రాబోవు రోజులలోవారి సహాయసహకారాలనిఅందచేస్తామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ ఛైర్మన్ చమర్తి జనార్ధన్ రాజు, కోశాధికారి సురేష్ కుమార్ జైన్, మేనేజింగ్ కమిటీ సభ్యులు బయ్యా ప్రసాద్, దాసరి రాజేంద్ర ప్రసాద్, కలికి శ్రీహరి రెడ్డి, యడవలి సురేష్, తలసేమియాసేవ ఎగ్జిక్యూటివ్ మెంబర్ షేక్ పర్వీన్, కాన్సర్ హెూస్పిటల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి లక్ష్మి, ఏఆర్ వి క్లినిక్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బిరుదువోలు వెంకురెడ్డి, బ్లడ్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వర ప్రసాద్ మాజీ ఛైర్మన్డాక్టర్ఏవి.సుబ్రమణ్యం, కంపెనీ ప్రతినిధులు, సిబ్బంది లైఫ్ మెంబర్స్ పాల్గొన్నారు.

మొగళ్లూరులో వైభవంగా శివపార్వతుల కళ్యాణం

విశాలాంధ్ర - పొదలకూరు: పొదలకూరు మండలం మొగళ్లూరు గ్రామంలో కార్తీకమాస మూడవ సోమవారం సందర్భంగా శివపార్వతుల కళ్యాణాన్ని వైభవంగా జరిపించారు. కార్తీక మాస వేడుకల్లో భాగంగామహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం సిద్ధల కొండెక్కి అక్కడ వెలిసి ఉన్న కామాక్షి సమేత సిద్దేశ్వర స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో పూజలు జరిపారు. రిటైర్డ్ టీచర్ కొత్తలూరు కోటేశ్వరరావు, సుగుణమ్మ దంపతులు, కుటుంబ సభ్యులు ఈ కొండ వద్ద నూతనంగా వేదికను నిర్మించారు. ఈ వేదిక వద్ద వాస్తు సుదర్శన హెూమాలను నిర్వహించారు

అసైన్మెంట్ పరీక్షలను పరిశీలించిన ఎంఈఓ

విశాలాంధ్ర-ఉదయగిరి: స్థానిక పట్టణంలోని ఆల్తురు రాంరెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పాఠశాలలు జరుగుతున్న సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలను మండల విద్యాధికారి టి వెంకటేశ్వర్లు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశ్న పత్రములు విద్యార్థులకు ఇచ్చేటప్పుడు జాగ్రత్త వహించి ఇవ్వాలని ఉపాధ్యాయులకు సూచించారు. అసైన్మెంట్ పరీక్షలలో విద్యార్థిని విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపించి మంచి ఫలితాలు సాధించాలని కోరారు. పరీక్షల అనంతరం వీలైనంత త్వరగా విద్యార్థుల బుక్లెట్స్‌ను కరెక్షన్ చేసి మార్కులు ఆన్ లైన్‌లో నమోదు త్వరగా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి శ్రీనివాస్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా కాకాణి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పొదలకూరు: పొదలకూరు పంచాయతీ బస్టాండ్ ఆవరణం లో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం మండల వైసిపి నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచాలు పేల్చి , కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా సర్వేపల్లి నియోజకవర్గం బూత్ కన్వీనర్ బచ్చల సురేష్ రెడ్డి, సర్వేపల్లి నియోజకవర్గం ఐటీ సెల్ వింగ్ సెక్రటరీ రావుల ఇంద్రసేన గౌడ్, వార్డు మెంబెర్ షేక్ అంజాద్, పొదలకూరు ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులు రెడ్డి పాల్గొని మాట్లాడారు. మాజీ మంత్రి కాకాణి. గోవర్ధన్ రెడ్డి 61వ జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పెదమల్లు రమణారెడ్డి, కొనం చిన బ్రహ్మయ్య, హేమంత్ కుమార్, గంగవరపు వేణుగోపాల్ రెడ్డి, దాదిబత్తిన భాస్కర్ రెడ్డి, వార్డు మెంబెర్లు, చెమికల వెంకటేశ్వర్లు యాదవ్, గుంటి భాస్కర్, బసవనూరు హరి, తదితరులు పాల్గొన్నారు.

మా పోలాన్ని మాకు ఇప్పించండి

తాహసిల్దాంకు వినతి పత్రం అందజేసిన రాజేశ్వరి

విశాలాంధ్ర-రాపూరు :రాపూరు మండలంలోని సిద్దవరం గ్రామం లో సర్వే నెంబర్ 353/2లో మా పెద్ద నాన ద్వారా మాకు వారసత్వంగా సంక్రమించిన, ఒక ఎకరం భూమిని, అదే గ్రామానికి చెందిన పందెటి అం కయ్య, సీతమ్మలు వారి పేరుపై మార్చు కుని, వాళ్లకు ఉన్నా భూమిని అమ్ముకుని, మా భూమిని, ప్రస్తుతం దుక్కి దున్ని నారు పోస్తూ, తాము అడిగితే దౌర్జన్యం చేస్తున్నారు. అదేవిధంగా గ్రామానికి చెందిన ఓరుపల్లి రాజారత్నం కూడా తమ పోలం ఆక్రమణ చేసి ఇబ్బంది పెడుతున్నారు.రెవెన్యూ అధికారులు విచారణ చేసి పోలం తమకు ఇప్పించాలని కొండాపురం రాజెశ్వరి రాపూరు తహసీల్దార్ కి ప్రజా విజ్ఞప్తిలలో భాగంగా ఏపి ఎంఆర్పిఎస్ మర రాష్ట్ర కార్యదర్శి కొండాపురం వెంకటేశ్వర్లు, ఎంఆర్పి ఎస్ సీనియర్ నాయకులు కదిరి వెంకటేశ్వర్ల తో కలిసి తాహసిల్ధార్ కు వినతిపత్రం అందజెసామాని తెలిపారు.

అందెశ్రీ మరణం

జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ శ్రద్ధాంజలి

విశాలాంధ్ర-కందుకూరు : మన కాలపు వాగ్గేయకారులలో అందెశ్రీ ఒకరు. ఆయన ఈరోజు ఉదయం కన్నుమూసినట్లు తెలిసి చాలా బాధకలిగింది. ఆయనకు 64ఏళ్ళు, ఆయన హఠాన్మరణం సాహితీ లోకానికి తీరని లోటు. ఆయనకు రావలసిన మరణం కాదని ఆయనకు జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ శ్రద్ధాంజలి ఘటిస్తున్నది.ఆయన రాసిన "మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు" అనే పాట నేటి ప్రపంచీకరణ చేసిన మానవ విధ్వంసాన్ని పాటరూపంలో గొప్పగా ఆవిష్కరించింది. తెలంగాణ రాష్ట్రం కోసం ఆయన జైజై తెలంగాణ అనే గీతం రాశారు.ఆయనే స్వయంగా పాడేవారు. పాటను రాసి పాడేవారిని వాగ్గేయకారులంటారు అటువంటి వారిలో అగ్రగణ్యులు అందెశ్రీ. 2004 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డిగ్రీ తెలుగు వాచకంలో అందెశ్రీ "మానవుడు" పాటను పాఠంగా పెట్టారు. ఆయనకు కాకతీయ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ఇచ్చింది.సమాజం మారాలని ఆకాంక్షించేవారు అందెశ్రీ ఆయనకు జాషువా సాహిత్య సాంస్కృతి సంస్థ అధ్యక్షులు ముప్పవరపు. కిషోర్, కార్యదర్శి చనమాల కోటేశ్వరరావు, సలహాదారులు గేరా చిరంజీవి, గాండ్ల హరిప్రసాదు, శ్రీరామ చినమాల కొండయ్య నివాళులు అర్పించారు. ఆయన విడిచి వెళ్ళిన కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

ఈద్గామిట్ట రోడ్డును ఆక్రమిస్తున్న ఆక్రమణదారులు

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : ఈద్గామిట్ట, తూకు మానుమిట్ట డౌన్, బీఈడీ కాలేజీ గోడ అంచున రోడ్డును, అక్రమిస్తున్న అక్రమదారులపై, మున్సిపల్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు. ఆ ప్రాంతవాసుల వివరాల మేరకు ఆ ప్రాంతంలో రోడ్డు సుమారు 30 అడుగులు ఉండాల్సి ఉంది. అక్కడ ప్రజలు పలువురు అనారోగ్యంతో వైద్యశాలకు వెళ్లాలంటే ఆటో, అంబులెన్స్ లో వెళ్లాల్సి ఉంది. ఆ వాహనాలు ఆ రోడ్డున రాకపోకలు సాగించాలంటే ఆక్రమణలతో వీలుకాని పరిస్థితి ఏర్పడింది. పలువురు యు టీజర్లు మద్యం సేవించి, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ, ఆ ప్రాంత రోడ్డులో దర్శనమిస్తున్నారు. ఆ రోడ్డు మార్గాన నడక సాగించాలంటే, ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా రోడ్డుకు అడ్డంగా కుర్చీలు వేసుకుని అక్రమ దారులు కూర్చోవడం, ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆ ప్రాంతవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నగర మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సమస్యపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రాంత వాసులు కోరుతున్నారు.

మాలపాటికి వైసిపి నాయకుల పరామర్శ

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు : సోషల్ మీడియా కేసుతో నెల్లూరు సెంట్రల్ జైల్లో ఉన్న లండన్ లోని ప్రముఖ వ్యాపారి మాలపాటి భాస్కర్ రెడ్డితో వైసీపీ రాష్ట్ర అనుబంధ సంఘాల అధ్యక్షులు ఆలూరి సాంబశివారెడ్డితో కలిసి, వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీపర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ములఖత్ అయ్యారు.ఈ సందర్భంగా వారు అధైర్య పడవద్దని పార్టీ అండగా ఉంటుందని భాస్కర్ రెడ్డి కి భరోసానిచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డిచంద్రశేఖర్రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నియంతృత్వ పోకడలను అవలంబిస్తూ సామాన్య ప్రజలను కూడా భయభ్రాంతులకు గురి చేస్తుందని అన్నారు.సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారన్న కారణంగావారం రోజుల కిందట తన తండ్రి అంత్యక్రియల్లో పాల్గొనేందుకు వచ్చిన భాస్కర్ రెడ్డిని అన్యాయంగా అక్రమ అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు.ఈ ఘటన కూటమి ప్రభుత్వ పరాకాష్టకు నిదర్శనమన్నారు ప్రజలు ఎక్కడైనా ఏదైనా మాట్లాడాలన్న కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలు దుర్మార్గాలను ప్రశ్నించాలనుకున్న వారిని టార్గెట్చేసి వారిని భయభ్రాంతులకు గురి చేయడం అక్రమ అరెస్టులకు పాల్పడడం కూటమి నేతలకు పరిపాటిగా మారిందన్నారు. ప్రజా స్వామ్యంలో ఈవిధమైన వింత పోకడలు సరికాదన్నారు. కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న అక్రమ అరెస్టులకు ప్రజలే ఆ పార్టీ నేతలకు బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉందని హెచ్చరిం చారు.అనంతరం జైలు వద్దకు విచ్చేసిన మాజీ మంత్రి జోగి రమేష్ సతీమణిని,కుమారుడినిచంద్రశేఖర్రెడ్డి కలిసి మాట్లాడారు.జోగి రమేష్ పై కూటమి ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసు నిలవదని తప్పకుండా నిర్దోషిగా ఈ కేసు నుంచి బయట పడతారనిధైర్యంగా ఉండాలని సూచించారు.

మొక్కలు నాటిన దాతలు

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలంలోని కోవురుపల్లి లో వేంచేసి ఉన్న గ్రామ దేవత పోలేరమ్మ గుడి ఆవరణలో సోమవారం కోవూరు పల్లి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి రామ్మోహన్ రెడ్డి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. అనంతరం విశ్వనాథరావుపేట రామస్వామి పాలెం లోని స్మశాన వాటిక పరిసరాలను తన సొంత నిధులు వెచ్చించి జెసిపి సహాయంతో శుభ్రం చేయించాడు. కార్యక్రమంలో ఆయన వెంట తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు కోవూరు పల్లి ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రామకృష్ణ తెలుగుదేశం పార్టీ నాయకులు హిందూపూర్ భాస్కర్ రెడ్డి మాజీ సర్పంచ్ నాటక రాణి సీనయ్య, రంగయ్య ఉన్నారు.

మా భూమికి హద్దులు చూపండి

తాహసిల్ధార్ కు వినతి పత్రం అందజేసిన నసీబా



విశాలాంధ్ర-రాపూరు: పట్టణానికి చెందిన సయ్యద్ నసీబా భర్త లెట్ జిలాని బాష తండ్రి సయ్య ద్ మాసుం సాహెబ్. నాభర్త లెట్ జిలాని బాషా కు రాపూరు మేజర్ పంచాయతీ లోని నవాపేటలో సచి వాలయం 3 పరిధిలో సర్వే నెంబర్ డివిజన్ నెంబర్ 1049-2పి 13 లో 2 ఎకరాల 50 సెంట్లు అసైన్డ్ భూమి లో నా భర్తపెరుతో 25 సంవత్సరల క్రితం 1బి అడంగల్,డీ పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చివున్నారుఅప్ప టినుండిఅందులోవ్వవసాయంచెసుకోనుచున్నాము. నాభర్త సయ్యద్ జిల్లాలోని బాషా 25 నవంబర్ 2015 అనారోగ్యం తో మృతి చెందారు.మాది నిరుపెద ముస్లిం మైనారటి కుటుంబం నా భర్త పేరు మీద వున్న సర్వే నెంబర్ 1049-2పి 13 లో గల 2ఎకరాల 50 సెంట్ల పోలం ను రాష్ట్ర వ్యాప్తం గా జరిగె పోలాల రీసర్వేలో నాభర్త పేరుతో వున్న భూమి హద్దులు చూపించి 1 బి అడంగల్, పట్టాదారు పాస్ పుస్తకాలు రివేన్యూ పరంగా అన్ లైన్ లో నాపేరు తో ఎంటర్ చెయించి మా భూమిని సాగు చెసు కోనుటకు అనుమతించి మాకు జీవ నోపాది కల్పించాలని సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేధికలో వినతి పత్రం అందజేశామని సయ్య ద్ నసీబా మిడియాకు తెలియజెసారు.

మెగా రక్తదాన శిబిరం -భారీగా పాల్గొన్న యువత

రక్తదానం చేసిన జడ్పిటిసి

విశాలాంధ్ర:-మనుబోలు : మనుబోలు పద్మావతి కళ్యాణ మండ పంలో సోమవారం నాయకులు హరి గోపాల్ రెడ్డి, జడ్పిటిసి అనితమ్మ, ఎంపీపీ వజ్రమ్మ ,భాస్కర్ గౌడ్, కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, అజయ్ కుమార్ రెడ్డి, ముంగర రవీంద్రరెడ్డి, గుండాల ఆదినారాయణ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం మెడిప్లస్ బ్లడ్ బ్యాంక్ సురేష్ (గూడూరు) వారి సౌజన్యంతో ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 70 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని సర్వేపల్లి నియోజకవర్గాన్ని అగ్రగామిలో నిలిపిన ఘనత ఒక్క మా నాయకుడు కాకాని గోవర్ధన్ రెడ్డికే దక్కుతుందన్నారు. జిల్లాకే కాకుండా రాష్ట్రానికి కూడా ఆయన సేవలో అవసరం ఉందని గుర్తించి పైకాపా లో ఆయనకి తగిన ప్రాము ఖ్యత ఇవ్వడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ ముందుకు సాగుతున్న మా నాయకుడు కాకాని గోవర్ధన్ రెడ్డి ఆయురారోగ్యాలతో మరిన్ని పదవులు అలంకరిం చాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాం అన్నారు. ఇదే కాకుండా ఆయన కుటుంబ సభ్యులు కూడా ఆయురా రోగ్యాలతో ఉండాలని కోరారు. జడ్పిటిసి అనితమ్మ రక్తదానం చేయడం విశేషం అనంతరం వారి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఉచ్చూరు కమలాకర్ రెడ్డి, యనమల అంకయ్య, బందెల వేణుగోపాల్, ప్రభాకర్ ,దువ్వూరు సుధాకర్ రెడ్డి, నవకోటి, తుపాకులగిరి, దయా కర్, రవి, శ్రీకాంత్, గుంజి రమేష్ ,కాంద్ర నాగమణి పాల్గొన్నారు.

పత్రికా స్వేచ్ఛను హరిస్తున్న కలెక్టర్ చర్యను ఖండిస్తున్నాం

సిపిఐ నెల్లూరు జిల్లా కార్యదర్శి అరిగేల సాయి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : విలేకరులపై దురుసుగా మాట్లాడిన చిత్తూరు కలెక్టర్ వైఖరికి సరికాదని విలేకరుల పని విధానంలో ఏదైనా తప్పు ఉన్న జిల్లా స్థాయి కలెక్టర్ ఆ విధంగా విలేకరులను ఫోన్ ద్వారా బెదిరిస్తూ మాట్లాడటం సరి కాదని ఈ చర్యలను నెల్లూరు జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ సమితి తీవ్రంగా ఖండిస్తుందని జిల్లా కార్యదర్శి అరిగెల సాయి అన్నారు.

ఘనంగా మాజీ మంత్రి కాకాణి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-మనుబోలు : మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన మనుబోలు పద్మావతి కళ్యాణ మండపం లో మెడిప్లస్ బ్లడ్ బ్యాంక్ సురేష్ (గూడూరు) సౌజన్యంతో సోమవారం మండల వైసిపి నాయకులు హరి గోపాల్ రెడ్డి, జడ్పిటిసి అనితమ్మ, ఎంపీపీ వజ్రమ్మ, భాస్కర్ గౌడ్, చంద్ర శేఖర్ రెడ్డి, అజయ్ కుమార్ రెడ్డి, ముంగర రవీంద్రారెడ్డి, గుండాల ఆదినారాయణ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. కాకాణి. గోవర్ధన్ రెడ్డి 61వ జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎక్కడా లేని విధంగా సర్వేపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి చేసిన ఘనత ఒక్క కాకాణి గోవర్ధన్ రెడ్డికే దక్కు తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఉచ్చూరు కమలాకర్ రెడ్డి, గుండాల ఆదినారాయణ, యనమల అంకయ్య, కొమ్మలపూడి సర్పంచ్ బందులు వేణు, ప్రభాకర్, దువ్వూరు సుధాకర్ రెడ్డి, దయాకర్, చల్లనవకోటి, తుపాకుల గిరి ,రవి, శ్రీకాంత్, గుంజి రమేష్, కాంద్రా నాగమణి పాల్గొన్నారు.

విక్రమ సింహపురి యూనివర్సిటీ మహిళల క్రీడా పోటీలు

విశాలాంధ్ర-కావలి: విఎస్‌యు కాలేజ్ కావలి నందు 7.8 తేదీలలో నిర్వహించారు. ఈ క్రీడలలో జవహర్ భారతి కళాశాల వాలీబాల్ విన్నర్స్ బాల్ బ్యాడ్మింటన్ విన్నర్స్ హ్యాండ్ బాల్ విన్నర్స్ బాస్కెట్బాల్ విన్నర్స్ టేబుల్ టెన్నిస్ సింగిల్స్ విన్నర్స్ డబుల్స్ విన్నర్స్ మరియు కబడ్డీ రన్నర్స్ , కోకో రన్నర్స్ షటిల్ బ్యాడ్మింటన్ రన్నర్స్ టెన్నిస్ సింగిల్స్ అండ్ డబుల్సులలో రన్నర్స్ సాధించడమే కాక అత్యధికంగా 85 పాయింట్లతో వి ఎస్ యు ఓవరాల్ గేమ్స్ ఛాంపియన్షిప సాధించడం జరిగింది ఉషోదయ మేనేజ్మెంట్ దొడ్ల వినయ్ కుమార్ రెడ్డి జవహర్ భారతి కళాశాల కరస్పాండెంట్ వి సుధాకర్ రెడ్డి మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ పి సుబ్రహ్మణ్యం నాయుడు మహిళా క్రీడాకారులను అభినందించారు.

కార్మికుల వేతనాలు చెల్లించాలి

విశాలాంధ్ర-కావలి: కావలి మున్సిపాలిటీలో డైలీ వేజ్ పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలని సోమవారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కావలి ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు... కావలి మున్సిపాలిటీలో 2016 నుండి డైలీ వేజ్ పారిశుద్ధ్య కార్మికులుగా 2025 వరకు కొనసాగుతున్న కార్మికుల నెలవారి వేతనం రూ 10,000 కొనసాగిస్తున్నారు పెరిగిన ధరలకు అనుకూలంగా డైలీ వేజ్ కార్మికులకు నెల్లూరు జిల్లా మినిమం వేజ్ కమిటీ జిల్లా కలెక్టర్ 2025 2026 ధరలకు అనుకూలంగా డైలీ వేజ్ వర్కర్స్ కమిటీ పారిశుద్ధ్య కార్మికుల వేతనం రూ 597 నిర్ణయించారు కమిటీ ఏదైతే నిర్ణయించిందో ఆ మేరకు డైలీ వేజ్ వర్కర్స్ వేతనం అమలు చేయాలని డైలీ వేజ్ వర్కర్స్ జీతాలు ప్రతినెల సక్రమంగా అందడం లేదని పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని కోరారు ఈ కార్యక్రమానికి యూనియన్ అధ్యక్ష కార్యదర్శి ఎండ్లూరి ఆదినారాయణ తన్నీరు వెంకటేష్ సిపిఐ సీనియర్ నాయకులు ఎం వెంకటేశ్వర్లు కావలి నియోజకవర్గం సహాయ కార్యదర్శి దమ్ము దుర్గా బాబు తదితరులు పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ భూ ఆక్రమణలపై సమగ్ర విచారణ జరిపించాలి

దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి

విశాలాంధ్ర-కావలి: కావలిలో రియల్ ఎస్టేట్ భూ ఆక్రమణలపై సమగ్ర విచారణ జరిపించాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. గ్రీవెన్స్ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు ఈసందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ కావలిలో చుట్టు పక్కల ఉన్న గ్రామాలలో భూ కబ్జాలు ఎక్కువ అయిపోయామని గత ప్రభుత్వంలో ఉన్నప్పుడు విచ్చలవిడిగా ప్రభుత్వ భూములు డొంక భూములు గుంటలు, చిన్న చిన్న చెరువులు సిజెఎఫ్ఎస్ ల్యాండ్, పట్టా భూములు కలిపి మున్సిపాల్టీ లెక్కల అధికారుల ప్రకారం 125 ఎకరాలు ఆక్రమించారని ఆముదాల దిన్నెలో దళితుల, గిరిజనులు వుండే ప్రాంతంలో 8 ఎకరాలు డొండ భూములు 3ఎకరాలు శ్మశాన భూములు ఆక్రమించారని తెలిపారు. వారికి శ్మశాన స్థలాలు కూడా లేవన్నారు. చెరువులో శవాలను పూడ్చుకోవాలని అధికారులు చెబుతున్నారని ప్రస్తుత ప్రభుత్వం భూకబ్జాదారులకు అనుకూలంగా ఉందని పేదల భూములు తీసుకొన్న వారిపై చర్యలు తీసుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారులపై సమగ్ర విచారణ జరిపించి భూములు స్వాధీనం చేసుకొని శ్మశానానికి ఇవ్వాలని భూకబ్జాదారులకు అనుకూలంగా ఉన్న అధికారులపై చర్యలు తీసుకోవాలని, ఆక్రమణలకు గురైన 125 ఎకరాలు స్వాధీనం చేసుకోవాలన్నారు. గిరిజనుల తరుపున బుజ్జమ్మ, మాజీ సర్పంచ్ అరగల రాములు దళితుల తరుపున జెడ్డా వాసు, శ్యామలమ్మ, తివాతి, ఇంకా అనేకమంది పాల్గొన్నారు.

జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించండి

ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించిన కేడబ్ల్యూప

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరులో వర్కింగ్ జర్నలిస్టులుగా పని చేస్తున్న ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కందుకూరు జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ (కేజేడబ్ల్యుఏ) యూనియన్ నాయకులు కందుకూరు ఎమ్మెల్యేను కోరారు. పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం కందుకూరు జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ (కేజేడబ్ల్యూఏ) యూనియన్ నాయకులు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ను కలిసి వినతి పత్రం అందజేశారు. ముందుగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కందుకూరులో జర్నలిస్టులు అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్నా వారిని ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదని, రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయిస్తారని పలుసార్లు హామీలు ఇచ్చి అమలు చేయలేదని వారు తెలిపారు. కందుకూరులో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమం తో పాటు అభివృద్ధిని ప్రజలకు తెలిసేలా జర్నలిస్టులు కృషి చేస్తున్నారని వారిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని వారికి నివేశన స్థలాలు మంజూరు చేసి గృహాలను నిర్మించుకునేందుకు ఆర్థిక సాయం అందించాలని వారు కోరారు. వినతి పత్రం అందించిన వారిలో కేజేడబ్ల్యుఏ అధ్యక్షులు యర్రంశెట్టి ఆనందమోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ గౌడ్ పేరు రాము, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కె కృష్ణ, కోశాధికారి చక్కా కేశవరావు, సభ్యులు ప్రభాకర్, ఎన్.కృష్ణమోహన్, శ్రీకాంత్, మాధవరావు ఉన్నారు.

పిచ్చి చెట్లు తొలగించాలని కమిషనర్‌కు వినతి

విశాలాంధ్ర-కందుకూరు:కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని విశ్వబ్రాహ్మణ స్మశానం మొత్తము మూడు ఎకరాల 45 సెంట్లు కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని.. గవర్నమెంట్ ఆసుపత్రి వెనక వైపు నుండి కేసరగుంట రోడ్డు లోని అగ్నిమాపక కేంద్రం పోయే రోడ్డులోవిశ్వబ్రాహ్మణ స్మశాన వాటిక ఉన్నది మొత్తము చిల్ల చెట్లు నిండి ఉన్నది కందుకూరు మున్సిపల్ కమిషనర్ కి సోమవారము గ్రీవెన్స్ నాడు కమిషనర్ కి మాజీ విశ్వబ్రాహ్మణ నాయకుడు బొల్లోజుల బాల బ్రహ్మచారి జెసిపి ద్వారా చెట్లు తొలగించి శుభ్రం చేయించమని మున్సిపల్ కమిషనర్ అర్జీ ఇవ్వటం జరిగినది నేను పరిశీలించి శుభ్రం చేయిస్తానని చెప్పడం జరిగినది

కాకాణి యూత్ అసోసియేషన్ చే విద్యార్థికి సన్మానం

విశాలాంధ్ర - పొదలకూరు: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో జిల్లాస్థాయిలో డిస్కస్ త్రో లో మంచి ప్రతిభ కనబరిచిన స్థానిక డిఎన్ఆర్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి భవాని శంకర్ ను కాకాణి గోవర్ధన్ రెడ్డి యూత్ అసోసియేషన్ సోమవారం సన్మానించింది. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా చివర రోజు ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. విద్యార్థికి శాలువా కప్పి సత్కరించారు. అలాగే డిస్కస్ త్రో తో పాటు 2 వేల రూపాయల ప్రోత్సాహక బహుమతిని అందించారు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఎస్కే అంజాద్,ఇన్చార్జి హెచ్ఎం బి నాగరాజు, ఫిజికల్ డైరెక్టర్లు జి సునీత, వి.శివకుమార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శశిధర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గంగిరెడ్డి, కార్యవర్గ సభ్యులు కె భాస్కర్ రెడ్డి, షేక్ జమీర్ పాల్గొన్నారు.

గిరిజనుల స్మశాన సమస్యను పరిష్కరించాలి

విశాలాంధ్ర-ముత్తుకూరు: గత వైసిపి పాలనలో ఏ రోజు కూడా గిరిజనుల యొక్క సమస్యలు పరిష్కరించాలని వారికి సరైన వసతులు కల్పించాలని ఆలోచన గాని లేని పరిపాలన మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పాలన చేశారని జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆరోపించారు. సోమవారం సోమవారం వెంకటాచలం మండలంలోని గిరిజన కాలనీలో స్మశాన సమస్యను పరిష్కరించాలని తాసిల్దార్ కు వినతిపత్రంలో చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గం సర్వనాశనం చేసి ఎక్కడా కూడా అభివృద్ధి చేయకపోగా మీరు వ్యక్తిగత విమర్శలకు పాల్పడుతున్నారు అన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని గిరిజన కాలనీలా సమస్యలను పరిష్కరించడంలో స్థానిక శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ముందంజలో ఉన్నారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ వాణి భవాని, జనసేన కార్యకర్తలుసంందూరి శ్రీహరి సుబ్రహ్మణ్యం శివరాత్రి సందీప్ మరియు స్థానిక గిరిజనులు పాల్గొన్నారు.

ఘనంగా ఆర్యవైశ్య మిత్రమండలి కార్తీక దీపోత్సవం

విశాలాంధ్ర - దగదర్తి : ఆర్యవైశ్య మిత్రమండలి ఆధ్వర్యంలో శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో జరిగిన కార్తీక దీపోత్సవం, వనభోజన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున విచ్చేసిన ఆర్య వైశ్య సోదర సోదరీమణులు అమ్మ వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మిత్రమండలి నాయకులు మాట్లాడుతూ కార్యక్రమం జయప్రదం చేసిన ఆర్యవైశ్య సోదర, సోదరీమణులకు కృతజ్ఞతాభి వందనములు తెలియజేసారు. సహకరించిన శ్రీ కన్యాకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థాన కమిటీ వారికి, సహాయసహకారాలు అందించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.